క్లుప్తంగా

సిరిసంపదలు కలగాలి



ఈ సంక్రాంతి నుంచి ప్రతీ కుటుంబానికి సిరి సంపదల కలగాలి. ప్రతీ ఇంటిలో సంతోషాలు వెల్లివిరియాలి. ప్రజలంతా ఆనందంగా గడుపుకోవాలి. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్సీ

సంక్రాంతి శుభాకాంక్షలు



నియోజకవర్గ ప్రజలందరికీ వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయ కర్త పిరియా సాయిరాజ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అన్నివిధాలుగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

పిరియా సాయిరాజ్, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, ఇచ్ఛాపురం

సంతోషంగా ఉండాలి



సంక్రాంతి పండగతో ప్రతీ కుటుంబం సంతోషంగా ఉండాలి. అన్నివర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో వెలుగొందాలి. పండగను ఆనందంగా జరుపుకోవాలి.

సింగుపురం మోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి

నిరుపేదలకు దుస్తులు పంపిణీ



వృద్ధుడికి దుస్తులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి నిరుపేదలు, యాచకులకు పలాస ఎస్‌పీవీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అధినేత తమలంపూడి శ్రీనివాసరావు దుస్తులను శనివారం పంపిణీ చేశారు. భోగిరోజు సందర్భంగా పలాస రామాలయంతో పాటు పలు దేవాలయాల్లో భోజన సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో రాజరాజేశ్వరి ఆస్పత్రి ఎండీ మల్లిపెద్ది నరేంద్రబాబు(చిన్ని), జిల్లా మెడికల్ రిప్రజెంట్స్ అసోసియేషన్ నాయకులు మన్యాల శ్రీనివాసయాదవ్, నాగరాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు కృషి



లౌడ్ స్పీకర్లు ప్రారంభిస్తున్న డీఎస్పీ శివరామిరెడ్డి

టెక్కలి రూరల్: అధికంగా రద్దీ ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు లౌడ్ స్పీకర్లు ఎంతగానో ఉపయోగపడతాయని కాశీబుగ్గ డీఎస్పీ ఎం.శివరామిరెడ్డి అన్నారు. టెక్కలి ఇందిరాగాంధీ జంక్షన్ వద్ద సీఐ చంద్రమౌళి, ఎస్‌ఐ రామకృష్ణలు ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన లౌడ్ స్పీకర్లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లౌడ్ స్పీకర్ల వలన కేవలం ట్రాఫిక్ నియంత్రణే కాకుండా, పోలీసులు ప్రజలకు చెప్పాల్సిన జాగ్రత్తలు వివరించవచ్చన్నారు. ఈ లౌడ్ స్పీకర్లు కేవలం రద్దీగా ఉండే సమయాల్లో మాత్రమే వాడనున్నట్లు వెల్లడించారు.



కాశీబుగ్గ: గాలిపటాలు ఎగురవేస్తున్న సీదిరి శ్రీదేవి తదితరులు



టెక్కలి: సత్యసాయి మందిరంలో చిన్నారులకు భోగిపండ్లు ఉత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



కవిటి: బొరివంకలో భోగి మంటలు వేస్తున్న యువకులు

పెద్ద పండగొచ్చే.. సందడి తెచ్చే

తెలుగింటి పెద్ద పండగ సంక్రాంతిలో భాగంగా ప్రధాన ఘట్టమైన భోగి పర్వదినాన్ని ప్రజలు శనివారం ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నా.. పెద్దా తారతమ్యం లేకుండా తెల్లవారుజాము నుంచే పోటాపోటీగా భోగి మంటలు వేసి సందడి చేశారు. పిల్లలు సంప్రదాయబద్ధంగా పిడకలను మంటల్లో వేసి మురిసిపోయారు. పలు గ్రామాల్లో ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల పాటలతో పల్లెలు, పట్టణాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

– సాక్షి నెట్‌వర్క్



సోంపేటలో భోగి మంట



కంచిలి: మండపల్లి వానప్రస్థాశ్రమంలో భోగి మంట వేస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: డొంకూరులో భోగి మంటలు



కాశీబుగ్గ: పలాస క్రీడా మైదానంలో భోగిమంట



వజ్రపుకొత్తూరు: భోగి వేడుక నిర్వహిస్తున్న పూండి గ్రామస్తులు



ఇచ్ఛాపురం: భక్తిశ్రద్ధలతో భోగిమంట వేస్తున్న యువత

సంక్షిప్తంగా..

యువత క్రీడల్లో రాణించాలి



విజేతలతో ఉద్దానం విద్యాభివృద్ధి వేదిక ప్రతినిధులు

పలాస: యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అనకాపల్లి జిల్లా ప్రణాళికాధికారి గేదెల రామారావు అన్నారు. మండలంలోని పెద్ద నీలావతిలో ఉద్దానం ప్రాంత విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 5కే రన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్దానం విద్యాభివృద్ధి వేదిక చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్, యూపీవీ అధ్యక్షుడు ఇసాకోటి జోగారావు, ప్రధాన కార్యదర్శి బొడ్డు చిన్నారావు, ఎంపల్లి కామేశ్వరరావు, బత్తిన ఓంకార్, రెయ్యి కృష్ణారావు, పి.బాలరాజు, తెప్పల వాసుదేవరావు, పాలిన కృష్ణారావు, కుత్తుం వినోద్, జి.లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం ఆశయాలను కొనసాగిద్దాం



నివాళులర్పిస్తున్న వివిధ ప్రజా సంఘాల నాయకులు

పలాస: తొలి తరం కమ్యూనిస్టు నాయకుడు, సమసమాజ నిర్మాణం కోసం తుది శ్వాస వరకు పోరాడిన మార్పు పద్మనాభం ఆశయాలను కొనసాగిద్దామని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరం వద్ద పద్మనాభం వర్ధంతి సభను శనివారం నిర్వహించారు. సీపీఐఎంఎల్ లిబరేషన్ నాయకుడు మద్దిల రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మద్దిల మల్లేశ్వరరావు, సీపీఐ పలాస నాయకుడు చాపర వేణుగోపాల్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు వంకల మాధవరావు, సీపీఎం నాయకుడు ఎన్.గణపతి, వినోద్, బి.ఓంకార్, దుష్యంత్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు దుస్తులు పంపిణీ



వలంటీర్లకు దుస్తులు అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఉన్నటువంటి 12వ వార్డు సచివాలయం వలంటీర్లకు కౌన్సిలర్ పోతనపల్లి ఉమా దుస్తులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పోతనపల్లి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సత్యరాజ్

కోటబొమ్మాళి: మండలంలోని శ్రీజగన్నాథపురం సర్పంచ్ నూక సత్యరాజ్ గ్రామానికి చెందిన 150 మందికి దుస్తులను శనివారం పంపిణీ చేశారు. తన తల్లిదండ్రులు స్వర్గీయ గోవిందరావు, రాములమ్మ జ్ఞాపకార్థం సత్యరాజ్ ఫౌండేషన్ ద్వారా ప్రతిఏటా భోగిరోజు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

మహిళకు ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కేశపురం గ్రామానికి చెందిన పేద మహిళ సూరు తరిణమ్మకు కాళీమాత సేవా సమితి సభ్యులు రూ.5 వేల ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను శనివారం అందజేశారు. ప్రతినెలా ఒక కుటుంబానికి తమ సంస్థ తరుపున అండగా ఉంటామని ప్రతినిధులు తెలిపారు.

కమనీయం.. గోదాదేవి కల్యాణం

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో గోదాదేవి కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు.. వేదమంత్రాల సాక్షిగా గోదాదేవి, రంగనాథుల కల్యాణాన్ని జరిపించారు. 30 రోజుల ధనుర్మాస దీక్షలు ముగింపులో భాగంగా ఈ వేడుకలను సాంప్రదాయబద్ధంగా చేశారు. కల్యాణోత్సవాల్లో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



కవిటి: బెజ్జిపుట్టుగలో గోదారంగనాథుల కల్యాణోత్సవం



మందస: కల్యాణోత్సవంలో నృత్యం చేస్తున్న కళాకారులు



ఇచ్ఛాపురం రూరల్: బొడ్డబూళి వేంకటేశ్వరుని ఆలయంలో గోదాదేవి కల్యాణం జరిపిస్తున్న దంపతులు



ఇచ్ఛాపురం: జగన్నాథస్వామి దేవాలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



మందస: శ్రీవాసుదేవ పెరుమాళ్‌స్వామి ఆలయంలో గోదాదేవి, రంగనాథుల కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

తిరుపతికి ఉచిత బస్ సర్వీస్

కోటబొమ్మాళి: మండలంలోని దంత గ్రామానికి చెందిన 48 మంది భక్తులకు సమ్రతా ఫౌండేషన్ సభ్యులు ఉచిత బస్ సౌకర్యంతో పాటు, వీఐపీ గేటు ద్వారా వేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. దర్శనం అనంతరం బస్సు గ్రామానికి శనివారం చేరుకున్నట్లు వివరించారు.

ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు



త్యాగరాజ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని టి.బరంపురం సీతారామ ఆలయం వద్ద త్యాగరాజు స్వామి 176వ ఆరాధనోత్సవాలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటాన్ని సంగీత కళాకారులు ఊరేగించారు. డాక్టర్ బ్రహ్మశ్రీ మావుడూరు సత్యనారాయణ శర్మ వాయులీనంతో పంచరత్న బృందగానంలో అలరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, ఆల్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిప్పన ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.